# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 115 క్రిష్ణా, మంగళవారం 20 - 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-







## జ్యూరిచ్ లో తెలుగు డయాస్పోరా సమావేశంలో ప్రసంగించిన సీఎం చంద్రబాబు




**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 19,** స్విట్జర్లాండ్ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు జ్యూరిచ్?లో జరిగిన తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి పునర్నిర్మిస్తున్నామని, రాబోయే రోజుల్లో రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులతో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ప్రభావం చూపగల కమ్యూనిటీగా ఎదగాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఒకప్పుడు నేను దావోస్?కు వచ్చినప్పుడు భారతీయులే తక్కువగా ఉండేవారు, తెలుగువారు అసలు కనిపించేవారు కాదు. కానీ ఇప్పుడు ఇక్కడ 20 దేశాల నుంచి వచ్చిన తెలుగువారిని చూస్తుంటే విజయవాడలో ఉన్నామా, తిరుపతిలో ఉన్నామా అనేంత సంతోషంగా ఉంది” అని అన్నారు. విదేశాల్లో ఉన్నా మన సంప్రదాయాలను పాటిస్తున్నారని, కోడిపందాలు తప్ప సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారని ప్రశంసించారు. తాను గతంలో విజన్ 2020, ఐటీ గురించి మాట్లాడినప్పుడు విమర్శలు వచ్చాయని, కానీ ఆనాటి నిర్ణయాల వల్లే నేడు తెలుగువారు 195 దేశాలకు వెళ్లగలిగారని గుర్తుచేశారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్నార్టీల పాత్ర అద్భుతమని కొనియాడారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే సదుద్దేశంతో పవన్ కల్యాణ్, బీజేపీ కలిసి వచ్చాయని తెలిపారు. “రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకురావాలని కోరగానే, ఎన్నార్టీలు ఆలోచించకుండా తరలివచ్చి కూటమి కోసం పనిచేశారు. కొందరు కార్యకర్తలతో సమానంగా కేసులు కూడా ఎదుర్కొన్నారు. ప్రజల ఆశీస్సులు, మీ అందరి సహకారంతో 93 శాతం స్ట్రైక్ రేట్?తో అద్భుత విజయం సాధించాం,అని చంద్రబాబు వివరించారు.విధ్వంసమైన రాష్ట్రాన్ని 18 నెలల కాలంలోనే తిరిగి గాడిన పెట్టామని, ‘స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’ విధానంతో బ్రాండ్?ను పునరుద్ధరించామని చెప్పారు. అభివృద్ధి విషయంలో మంత్రులతో తాను పోటీ పడుతూ పెద్ద ఎత్తున పెట్టుబడులు సాధించామన్నారు. ఆర్సెలర్ మిట్టల్ సంస్థ రూ.1 లక్ష కోట్లతో ఉక్కు పరిశ్రమ స్థాపిస్తోందని, ఏఎం గ్రీన్ సంస్థ 10 బిలియన్ డాలర్లతో కాకినాడలో గ్రీన్ అమోనియా ప్లాంట్ ఏర్పాటు చేస్తోందని వెల్లడించారు. దేశంలోకి వచ్చిన అతిపెద్ద పెట్టుబడి గూగుల్ రూపంలో ఏపీకే వచ్చిందన్నారు.యువతను ప్రోత్సహించడంలో భాగంగానే లోకేష్, రామ్మోహన్?నాయుడు, టీజీ భరత్ వంటి వారికి పదవులు ఇచ్చామని తెలిపారు. రామ్మోహన్?నాయుడు కేంద్రంలోనే అత్యంత పిన్నవయస్కుడైన కేబినెట్ మంత్రి కావడం గర్వకారణమన్నారు. “పదవులు వస్తే గ్లామరే కాదు, రాళ్లు కూడా పడతాయి. సవాళ్లను ఎదుర్కోవడం యువత నేర్చుకోవాలి అని హితవు పలికారు. టెక్నాలజీ ప్రాధాన్యతను వివరిస్తూ లైచెన్ స్టెయిన్ అనే చిన్న దేశం టెక్నాలజీతోనే సంపన్న దేశంగా మారిందని, అందుకే తాము కూడా క్వాంటం, ఏఐ, స్పేస్, డ్రోన్ టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్నామని తెలిపారు. డ్రోన్ ఆపరేషన్లకు అనుమతులు వేగవంతం చేసే బాధ్యతను కేంద్రమంత్రి రామ్మోహన్?నాయుడు తీసుకోవాలని కోరారు. ఎలక్ట్రానిక్స్, హెల్త్ డివైసెస్, ఫార్మా, ప్రకృతి సేద్యం, నీటి భద్రత వంటి రంగాలపై దృష్టి సారించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## ఏపీకి రావొద్దని ఏడుపుగొట్టు టీం కంపెనీలకు ఈమెయిల్స్ పెడుతోందని నారా లోకేశ్ విమర్శలు



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 19,** ఏపీలో ఉన్న టీం 11’ ముఖం చూసి ఎవరైనా పెట్టుబడులు పెట్టడానికి వస్తారా అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా ప్రశ్నించారు. పెట్టుబడుల కోసం తాము ప్రయత్నిస్తుంటే, ఏపీకి రావొద్దని ఆ ‘ఏడుపుగొట్టు టీం’ కంపెనీలకు ఈ-మెయిల్స్ పెడుతోందని ఆరోపించారు. కోడికత్తి, బాబాయి హత్య, ప్రజాధనంతో ప్యాలెస్ కట్టుకున్న క్రెడిట్ మాత్రమే వారికి దక్కుతుందని ఎద్దేవా చేశారు. దావోస్?లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు స్విట్జర్లాండ్ వెళ్లిన ఆయన, జ్యూరిచ్ లో ఏపీఎనచవతీతీచర్టీ ఆధ్వర్యంలో జరిగిన యూరప్ తెలుగు డయాస్పోరా సమావేశంలో సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, పరోక్ష విమర్శలు గుప్పించారు.ఏపీలో టీం 11 ఉంది. అర్థమైందా రాజా అదో ఏడుపుగొట్టు టీం. పెట్టుబడులు తీసుకువస్తామంటే ఏడుస్తారు. పెట్టుబడుల కోసం సింగపూర్ కు వెళితే ఏపీకి రావద్దని ఆ ఏడుపుగొట్టు టీం ఈ-మెయిల్స్ పెట్టే పరిస్థితి. కొన్ని కంపెనీలను కలిస్తే ఏపీకి రావొద్దంటూ వారికి కూడా ఈ-మెయిల్స్ పెడుతున్నారు. సీఎం చంద్రబాబు గారిని చూసి సదరు కంపెనీలు వస్తే మాత్రం క్రెడిట్ తీసుకోవాలనుకుంటారు. మళ్లీ క్రెడిట్ చోరీ అంటారు. టీం 11 ముఖం చూసి ఎవరైనా రాష్ట్రంలో పెట్టబడులు పెట్టడానికి వస్తారా కోడికత్తికి వారికి క్రెడిట్ ఇవ్వాలి. బాబాయిని లేపేసిన క్రెడిట్ ఇవ్వాలి. చెల్లినీ, తల్లినీ గెంటేసిన క్రెడిట్ ఇవ్వాలి. రూ.700 కోట్ల ప్రజాధనంతో విశాఖలో ప్యాలస్ కట్టుకున్న క్రెడిట్ ఏడుపుగొట్టు టీంకి ఇవ్వాలి అంటూ లోకేశ్ సెటైర్ల వర్షం కురిపించారు.గత 18 నెలల్లో ప్రజా ప్రభుత్వం రూ.23.50 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకుందని, దీని ద్వారా 16 లక్షలకు పైగా ఉద్యోగాలు రాబోతున్నాయని లోకేశ్ తెలిపారు. దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25.3 శాతం ఒక్క ఆంధ్రప్రదేశ్?కే రావడం గర్వకారణమని, పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ ఇప్పుడు నంబర్ 1 స్థానంలో ఉందని అన్నారు.తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడి, ఢిల్లీని సైతం దద్దరిల్లేలా చేసిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఆయన తెలుగుదేశం పార్టీని స్థాపించడం వల్లే తెలుగుజాతికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందన్నారు. ఎన్టీఆర్ ఆశయాలకు అభివృద్ధిని జోడించి రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు అని లోకేశ్ అన్నారు. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ కంపెనీలు నేడు ఏపీ వైపు చూస్తున్నాయంటే దానికి కారణం ‘బ్రాండ్ సీబీఎన్’ అని స్పష్టం చేశారు.సీఎం చంద్రబాబుకు ఉన్న విజన్ కారణంగా ఆయన్ను ఏ విషయంలో అయినా గుడ్డిగా అనుసరించవచ్చని లోకేశ్ అన్నారు. ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా కొందరు విమర్శిస్తారని, కానీ భవిష్యత్తులో అవే అభివృద్ధి ఫలాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తమకు జీపీఎస్ లాంటివారని, ఆయన నాయకత్వంలో తామంతా ఒక యంగ్ టీంగా ఎటువంటి ఈగోలు లేకుండా పనిచేస్తున్నామని తెలిపారు. ఆయన విజన్ సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు.’బ్రాండ్ సీబీఎన్’ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’, ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ‘డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్’ వల్లే కంపెనీలు ఏపీకి క్యూ కడుతున్నాయని వివరించారు. గుజరాత్, ఒడిశా మాదిరిగా రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా ముఖ్యమని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఈ ప్రభుత్వం కనీసం 15 ఏళ్లు కొనసాగాలని ఆకాంక్షించారు.ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండిలా సాగుతున్నాయని, డీఎస్సీ పూర్తి చేయడం, కానిస్టేబుల్ ఉద్యోగాలు కల్పించడం వంటి హామీలను నిలబెట్టుకున్నామని తెలిపారు.ఒకే రాజధాని అమరావతి, అభివృద్ధి వికేంద్రీకరణ తమ ప్రభుత్వ అజెండా అని స్పష్టం చేశారు. చిత్తూరు-కడపను ఎలక్ట్రానిక్స్ హబ్?గా, కర్నూలును రెన్యువబుల్ ఎనర్జీ హబ్?గా, ఉత్తరాంధ్రను ఫార్మా, ఐటీ హబ్?గా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారంతా ఆంధ్రప్రదేశ్?కు బ్రాండ్ అంబాసిడర్లుగా మారి, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని లేదా తాము పనిచేస్తున్న కంపెనీలను ఏపీకి తీసుకురావాలని లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, మంత్రి టీజీ భరత్, ఏపీఎనచవతీతీచర్టీ అధ్యక్షుడు డా. వేమూరు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి ఘోర ఓటమి తప్పదన్న అప్పలనాయుడు



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 19,** ఏపీలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి ఘోర పరాజయం తప్పదని విజయనగరం టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు జోస్యం చెప్పారు. వార్డ్ మెంబర్ నుంచి కార్పొరేషన్ స్థాయి వరకు కూటమి అభ్యర్థులే ఘన విజయం సాధిస్తారని, వైసీపీని చిత్తుగా ఓడిస్తామని ధీమా వ్యక్తం చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో చేయలేని అభివృద్ధిని ముఖ్యమంత్రి చంద్రబాబు కేవలం 16 నెలల్లోనే చేసి చూపించారని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు చంద్రబాబుకు రెండు కళ్లు లాంటివని, తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీకి మంచి ఆదరణ ఉందని తెలిపారు.తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయాలా వద్దా అనే విషయంపై పార్టీ అధిష్ఠానం తగిన నిర్ణయం తీసుకుంటుందని అప్పలనాయుడు చెప్పారు.

## వైసీపీ ప్రభుత్వం అనేక అక్రమాలకు పాల్పడిందన్న మాధవ్



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 19,** ఏపీ రాజకీయాల్లో త్వరలోనే సంచలన పరిణామాలు చోటుచేసుకోనున్నాయని రాష్ట్ర బీజేపీ చీఫ్ మాధవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం కేవలం లిక్కర్ అవినీతికి మాత్రమే పరిమితం కాకుండా అనేక అక్రమాలు, అరాచకాలకు పాల్పడిందని విమర్శించారు. అక్రమాలకు పాల్పడిన వారెవరికైనా తప్పకుండా శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు తీసుకోబోతోందని వెల్లడించారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తాజాగా చేసిన ట్వీట్ పై స్పందిస్తూ ఆయన ఈ మేరకు స్పందించారు.అనంతరం పార్టీ విషయాలపై మాట్లాడుతూ, బీజేపీలో మూడేళ్లకు ఒకసారి జాతీయ అధ్యక్షుడు మారే సంప్రదాయం ఉందని చెప్పారు. కార్యకర్తలకు ప్రాధాన్యం ఇచ్చే పార్టీ బీజేపీ అని, దేశవ్యాప్తంగా పార్టీకి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. బీజేపీ జాతీయ నూతన అధ్యక్షుడి ఎన్నిక నేపథ్యంలో తాము ఢిల్లీకి వచ్చామని వివరించారు.నితిన్ నబీన్?కు మద్దతుగా ఏపీ బీజేపీ తరఫున రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తున్నామని మాధవ్ తెలిపారు. ఒక్కో సెట్లో 20 మంది సభ్యులు ఉండేలా నామినేషన్లు వేస్తున్నామని చెప్పారు. మరోవైపు, ఈరోజు సాయంత్రం 4 గంటల వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగనుంది. సాయంత్రం 4 నుంచి 6 వరకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ఉంటుంది. అనంతరం, సాయంత్రం 6 గంటలకు పార్టీ జాతీయ కొత్త అధ్యక్షుడి పేరును బీజేపీ అధిష్ఠానం ప్రకటిస్తుంది. ఒకవేళ ఏకగ్రీవం అయితే, నిర్ణీత సమయం కంటే ముందే ప్రకటించే అవకాశం ఉంది.

## వందే భారత్ స్లీపర్ టికెట్లకు కొత్త రూల్స్



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 19,** వందే భారత్ స్లీపర్ రైళ్ల రాకతో భారతీయ రైల్వే వ్యవస్థలో ఒక కొత్త శకం ప్రారంభమైంది. ప్రయాణికులకు అత్యాధునిక సౌకర్యాలు అందిస్తున్న తరుణంలో, రైల్వే శాఖ టికెట్ రిజర్వేషన్ మరియు రద్దు (ఝుఅఎవశ్రీశ్రీఫ్అశీఅ) విధానంలో కొత్త, కఠిన నిబంధనలు ప్రవేశపెట్టింది.వందే భారత్ స్లీపర్ రైళ్లలో టికెట్ రద్దు చేయాలనుకునే ప్రయాణికులకు కొత్త నిబంధనలు పెద్ద షాక్ ఇచ్చే విధంగా ఉన్నాయి. ఇప్పుడు ఒక టికెట్?ను 72 గంటలకు ముందే రద్దు చేస్తే మొత్తం టికెట్ ధరలో 25% రద్దు ఛార్జీగా అవుతుంది.అయితే, టికెట్?ను 72 గంటల నుండి 8 గంటల మధ్య రద్దు చేస్తే, రైల్వే శాఖ మొత్తం టికెట్ విలువలో 50% మొత్తాన్ని రద్దు ఛార్జీగా తీస్తుంది.ముఖ్యంగా, ప్రయాణ సమయానికి 8 గంటల లోపు రద్దు చేస్తే ఏ రిఫండ్ కూడా లభించదు. అంటే ఆ టికెట్?కు మీరు ఒక్క రూపాయి కూడా తిరిగి పొందలేరు.ఈ కొత్త చర్య చివరి నిమిషం లో టికెట్లను రద్దు చేసే ప్రయాణికులను నిరుత్సాహపరచడానికి తీసుకోవడమని అధికార వర్గాలు చెబుతున్నాయి --- తద్వారా సీట్లు వృథా కాకుండా ఉండాలని లక్ష్యంగా పెట్టినట్టు తెలిపింది.రైల్వే శాఖ మరో కీలక నిర్ణయం తీసుకుంది: రైళ్లలో లేదా విధానం ఉండదు. అంటే, కేవలం కన్ఫర్మ్ అయిన టికెట్లు ఉన్నవారు మాత్రమే ప్రయాణం చేయగలరు; =ూజ లేదా వెయిటింగ్ టికెట్లను ఇవ్వడం లేకుండా పూర్తిగానే తీసివేశారు.ఈ మార్పుల వల్ల ప్రయాణికులు తమ ప్రయాణ ప్రణాళికను పూర్తిగా ఖచ్చితంగా నిర్ణయించి టికెట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది, లేకపోతే రద్దు సమయంలో భారీ నష్టాలు ఎదురవచ్చు.

# ట్రంప్ కు సెనేటర్ల లేఖ..

## భారత్ 30 శాతం సుంకాలపై రగడ!



క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 19, భారత్–అమెరికా వాణిజ్య చర్చల్లో పప్పుధాన్యాల వివాదం కొత్త ఉత్కంఠను రేపుతోంది. అమెరికా పప్పుధాన్యాలపై భారత్ విధిస్తున్న 30 శాతం దిగుమతి సుంకాన్ని తొలగించేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ ఇద్దరు అమెరికన్ సెనేటర్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్?కు లేఖ రాయడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు భారత్, అమెరికా మధ్య కుదరబోతున్న కీలక వాణిజ్య ఒప్పందానికి ఈ పప్పుధాన్యాలు అడ్డంకిగా మారేలా కనిపిస్తున్నాయి.

అమెరికాలోని ప్రధాన పప్పుధాన్యాల ఉత్పత్తి రాష్ట్రాలైన నార్త్ డకోటా, మోంటానాలకు చెందిన సెనేటర్లు కెవిన్ క్రామర్, స్టీవ్ డైన్స్.. ట్రంప్?కు ఇటీవల ఒక లేఖ రాశారు. అమెరికా నుంచి ఎగుమతి అయ్యే పప్పుధాన్యాలపై భారత్ విధిస్తున్న 30 శాతం సుంకం అన్యాయమని.. దీనివల్ల అమెరికా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

గతేడాది ట్రంప్ సర్కార్ భారత ఉత్పత్తులపై 50 శాతం భారీ సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతిచర్యగా భారత్ కూడా నవంబర్ 1వ తేదీ నుంచి అమెరికా పప్పు ధాన్యాలపై 30 శాతం సుంకాన్ని అమలులోకి తెచ్చింది. నిజానికి 2026 మార్చి వరకు ఈ దిగుమతులపై ఎటువంటి సుంకాలు ఉండవని భారత్ గతంలో ప్రకటించినప్పటికీ.. మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది.

ప్రపంచ పప్పుధాన్యాల వినియోగంలో భారత్ వాటా దాదాపు 27 శాతం కావడం గమనార్హంఅమెరికా రైతులకు భారత్ అతిపెద్ద మార్కెట్?గా ఉంది. అందుకే, ప్రధాని మోదీతో నేరుగా చర్చించి ఈ సుంకాలను తగ్గించేలా చూడాలని సెనేటర్లు ట్రంప్?ను కోరారు. 2020లో కూడా ట్రంప్ తన భారత పర్యటనలో ఇలాగే పప్పుధాన్యాల రైతుల సమస్యను ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లారని వారు గుర్తు చేశారు.

ట్రేడ్ డీల్?పై ప్రభావంసుంకాలు, ప్రతి సుంకాలతో భారత్ అమెరికా మధ్య గత కొన్ని నెలలుగా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ పరిస్థితి ఇప్పుడిప్పుడే సద్దుమణుగుతోంది. ఒకవైపు వాణిజ్య ఒప్పందం కొలిక్కి వస్తుందని భావిస్తున్న తరుణంలో.. అమెరికా వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ యాక్సెస్ కోరడం భారత్?కు ఇబ్బందికరంగా మారింది. ముఖ్యంగా స్థానిక రైతుల ప్రయోజనాలను కాపాడటం తమకు అత్యంత కీలకమని ఇప్పటికే ప్రధాని మోదీ తేల్చి చెప్పిన తరుణంలో.. ఈ పప్పు పాలిటిక్స్ వివాదం యూఎస్–ఇండియా ట్రేడ్ డీల్?ను ఎంతవరకు ప్రభావితం చేస్తుందనేది వేచి చూడాలి.

# కదలని బీఎన్ రోడ్డు పనులు

క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 19 వర్షాకాలం ముగిసి రెండు నెలలు దాటినప్పటికీ భీమిలి– నర్సీపట్నం (బీఎన్) రోడ్డు పనుల్లో కదలిక లేదు. ఈ ఏడాది మార్చిలోగా పనులు పూర్తి చేస్తామని, ప్రభుత్వం నిధులు కూడా కేటాయించిందని గత నెలలో కోర్టు విచారణకు హాజరైన సందర్భంలో ఆర్?అండ్?బీ ఉన్నతాధికారులు తెలిపారు. గడువులోగా పనులు పూర్తి చేస్తామని కోర్టుకు లిఖితపూర్వకంగా హామీ కూడా ఇచ్చారు. సంక్రాంతి పండగ ముందు జిల్లా పర్యటనకు వచ్చిన ఆర్?అండ్?బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు జిల్లాలో వివిధ రహదారుల అభివృద్ధి పనులతోపాటు బీఎన్? రోడ్డు పనులు కూడా త్వరలోనే పూర్తవుతాయని ప్రకటించారు. అయినాసరే బీఎన్? రోడ్డు పనుల్లో ఎటువంటి పురోగతి లేదు. రెండు నెలల క్రితం గోవాడ, వెంకన్నపాలెం గ్రామాల వద్ద కల్వర్టుల నిర్మాణానికి డైవర్షన్? రోడ్డు పనులు చేపట్టి, నాలుగు రోజులు హడావిడి చేసి ఆ తరువాత పూర్తిగా ఆపేశారు. బీఎన్? రోడ్డు పనులు పూర్తిచేయకపోవడానికి ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయకపోవడమే కారణమంటూ ఇటీవల వరకు కాంట్రాక్టర్?కు చెందిన ప్రతినిధులు చెబుతూ వచ్చారు. అయితే ప్రభుత్వం ఇటీవల రూ.5 కోట్లు విడుదల చేయడంతోపాటు, గ్రాంటు కూడా అందుబాటులో ఉంచినట్టు ఆర్?అండ్?బీ అధికారులు చెబుతున్నారు. కానీ కాంట్రాక్టర్?తో పనులు చేయించడంలో అధికారులు ఎందుకు విఫలం అవుతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎన్?డీబీ నిధులతో చేపట్టిన ఈ రహదారిలో కొన్ని వర్కులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రాంటును కూడా కేటాయించి టెండర్లు కూడా పిలిచింది. కానీ ప్రధానమైన రహదారి పనులను కాంట్రాక్టర్? మొదలుపెట్టలేదు.

దుమ్ము, ధూళితో అవస్థలు ఉమ్మడి జిల్లా రవాణాలో కీలకమైన బీఎన్? రోడ్డు అధ్వానంగా వుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైసీపీ హయాంలో ఐదేళ్లపాటు నిర్వహణను గాలికొదిలేయడంతో ఈ పరిస్థితి ఏర్పంది. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటినప్పటికీ పరిస్థితిలో అణువంతైనా మార్పులేదు. పైగా రవాణా కష్టాలు మరింత పెరిగాయి. అక్కడక్కడ గోతులను గ్రావెల్?, కాంక్రీట్? మిక్చర్?తో కప్పారు. వాహనాల రాకపోకలతో దుమ్ము, ధూళి ఎగిసి వాహచోదకులు ప్రయాణికుల కళ్లల్లో పడుతున్నది.

# అమెరికాలో భారత సంతతి దంపతుల అరెస్ట్

క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 19, విదేశాల్లో స్థిరపడి ఎంతో గౌరవప్రదంగా బతకాల్సిన భారత సంతతి దంపతులు అడ్డదారిలో డబ్బు సంపాదించాలనే ఆశతో దారుణాలకు పాల్పడి కటకటాలపాలయ్యారు. ఉత్తర వర్జీనియాలోని డమ్?ఫ్రైస్ ప్రాంతంలో ఒక మోటల్ కేంద్రంగా డ్రగ్స్ సరఫరా, వ్యభిచార ముఠాను నడుపుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న భారతీయ జంటను అమెరికా ఫెడరల్ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ వార్త ఇప్పుడు స్థానిక ప్రవాస భారతీయులలో తీవ్ర కలకలం సృష్టిస్తోంది.

మోటల్ ముసుగులో నేర సామ్రాజ్యం

52 ఏళ్ల వయసు కల్గిన కోషా శర్మ, 55 ఏళ్ల వయసు కల్గిన ఆమె భర్త తరుణ్ శర్మ కలిసి ‘కోషా ఎల్?ఎల్?సీ’ అనే సంస్థ ద్వారా ‘రెడ్ కార్పెట్ ఇన్’ అనే మోటల్?ను నడుపుతున్నారు. అయితే ఈ హోటల్ కేవలం ప్రయాణికుల విడిది కోసం కాకుండా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని ఎఫ్?బీఐ గుర్తించింది. ముఖ్యంగా మోటల్?లోని మూడో అంతస్తును డ్రగ్స్ విక్రయాలు, వ్యభిచారం కోసం వీరు ప్రత్యేకంగా కేటాయించినట్లు విచారణలో తేలింది. ఈ అక్రమ దందాల ద్వారా వచ్చే లాభాల్లో ఈ దంపతులు భారీగా వాటాలు తీసుకున్నట్లు అధికారులు ప్రాథమిక ఆధారాలు సేకరించారు.

ఎఫ్‌బీఐ ‘సీక్రెట్’ ఆపరేషన్

గత రెండేళ్లుగా ఈ మోటల్?పై నిఘా పెట్టిన అధికారులు.. నిందితులను రెడ్ హ్యాండెడ్?గా పట్టుకునేందుకు ఒక పక్కా ప్లాన్ వేశారు. 2023 మే నుంచి 2025 డిసెంబర్ మధ్య కాలంలో పోలీసులు పలుమార్లు కస్టమర్ల వేషంలో వెళ్లి సోదాలు జరిపారు. ఈ కాలంలో 9 సార్లు వ్యభిచార ఒప్పందాలు, 15 సార్లు ప్రమాదకరమైన



డ్రగ్స్ కొనుగోళ్లు జరిగినట్లు కోర్టు పత్రాలు వెల్లడిస్తున్నాయి. ఇందులో 11 సార్లు అత్యంత ప్రాణాంతకమైన ‘ఫెంటానిల్’ డ్రగ్, 4 సార్లు కొకైన్ విక్రయాలు జరిగాయి.

నిందితులకు 10 ఏళ్ల జైలు శిక్ష?

ఈక్రమంలోనే ఈ దంపతులపై డ్రగ్స్ పంపిణీకి కుట్ర పన్నడం, వ్యభిచారాన్ని ప్రోత్సహించడం వంటి తీవ్రమైన క్రిమినల్ అభియోగాలు మోపారు. ఈ కేసులు నిరూపితమైతే.. అమెరికా చట్టాల ప్రకారం వీరికి కనీసం 10 ఏళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉంది. శర్మ దంపతులతో పాటు మార్గో వాల్డన్ పియర్స్, జాషువా రోడెరిక్, రషార్డ్ పెర్రిష్ స్మిత్ అనే మరో ముగ్గురు వ్యక్తులను కూడా అధికారులు ఈ ఆపరేషన్?లో భాగంగా అదుపులోకి తీసుకున్నారు.

# రెండో విడత భూసమీకరణలో మారిన ప్లాన్.. ఇక మరింత వేగంగా



క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 19, అమరావతి రాజధాని కోసం ఏపీ ప్రభుత్వం రెండో విడత భూసమీకరణ చేపడుతున్న సంగతి తెలిసిందే. ఏడు గ్రామాల పరిధిలో 16,666 ఎకరాల భూమిని రెండో విడతలో సమీకరించనున్నారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించనుంది. అయితే తొలివిడతలో మాదిరిగా కాకుండా ఈసారి రైతులందరికీ ఒకేచోట రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించనున్నట్లు సమాచారం. అమరావతి కేపిటల్ రీజియన్ డెవలప్?మెంట్ అథారిటీ ఈ దిశగా ఆలోచనలు చేస్తున్నట్లు తెలిసింది. రెండో విడత ల్యాండ్ పూలింగ్?లో భూములు ఇచ్చే రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించేందుకు సీఆర్డీఏ సింగిల్ లేఅవుట్ అభివృద్ధి చేయనున్నట్లు సమాచారం. ఈ దిశగా సీఆర్డీఏ అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు. త్వరలోనే ఈ ప్రతిపాదనకు ఆమోదం కోసం ప్రభుత్వానికి నివేదించనున్నారు. రాజధాని అమరావతి విస్తరణ ప్రణాళికల్లో భాగంగా ఏపీ ప్రభుత్వం రెండో విడత భూసమీకరణ చేపడుతోంది. తొలి దశలో రైతులకు ప్లాట్లు తిరిగి ఇచ్చేందుకు ప్రతి గ్రామంలో లేఅవుట్లను అభివృద్ధి చేశారు. రైతులు తమ గ్రామాల్లోనే రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించాలని పట్టుబట్టడంతో ప్రభుత్వం.. వారి గ్రామాల్లోనే లేఅవుట్లను అభివృద్ధి చేశారు.

అయితే ఈ నిర్ణయంతో లేఅవుట్ల అభివృద్ధి తర్వాత ప్రభుత్వానికి లభించిన భూమి వేర్వేరు ప్రాంతాలలో ఉండిపోయింది. పెద్ద కేటాయింపులు చేయడానికి ఒకే చోట పెద్ద మొత్తంలో భూమి అందుబాటులో లేకపోవడం వల్ల ప్రభుత్వానికి సమస్యలు ఎదురయ్యాయి. మరోవైపు ఎక్కువ లేఅవుట్లు ఉండటం వల్ల ప్రతి లేఅవుట్?కు ప్రత్యేక మౌలిక సదుపాయాలు అవసరమని, దీనివల్ల ఖర్చులు పెరుగుతాయని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలోనే రెండో విడతలో భూములు అప్పగించే రైతులకు ఒకేచోట లేఅవుట్ అభివృద్ధి చేసి.. అందులోనే రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించే ఆలోచనలు చేస్తున్నారు. మరోవైపు ఒకే చోట ప్లాట్లు కేటాయించడం వల్ల ప్రభుత్వం సేకరించిన భూములు ఏకీకృతం అవుతాయని, అంతర్జాతీయ విమానాశ్రయం, ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వంటి ప్రాజెక్టులకు కేటాయించడానికి అనుకూలంగా ఉంటాయని సీఆర్డీఏ అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్టులకు ఒకే చోట భారీ భూమి అవసరమని అధికారులు చెప్తున్నారు.మరోవైపు అభివృద్ధి చేసిన ప్లాట్లను వెంటనే అప్పగించాలని రైతులు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో.. ఒకే లేఅవుట్?ను అభివృద్ధి చేస్తే పనులు త్వరగా పూర్తి చేయవచ్చని అధికారులు భావిస్తున్నారు. త్వరలోనే ఈ ప్రతిపాదనను ప్రభుత్వం ముందు ఉంచేందుకు సీఆర్డీఏ అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు.

# ఉపాధి హామీ కూలీల,,,ఫిర్యాదుల నమోదు, పరిష్కారం కోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్

క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 19,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం .. మనదేశంలో విజయవంతంగా అమలవుతూ.. ఎక్కువ మంది ప్రయోజనం పొందుకున్న పథకం. గ్రామీణ ప్రాంతాల్లోని వారు ఉపాధి లేదనే కారణంగా గ్రామాల నుంచి వలస వెళ్లకుండా.. వారికి పని కల్పిస్తూ అండగా నిలుస్తోంది ఉపాధి హామీ పథకం . కేంద్ర ప్రభుత్వం ఈ పథకం పేరును ఇటీవల వీబీ జీరామ్?జీ పథకంగా మార్చిన సంగతి తెలిసిందే. అలాగే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గతంలో ఏడాదికి వంద రోజుల పని కల్పిస్తూ ఉంటే.. ప్రస్తుతం ఆ సంఖ్యను 125 రోజులకు పెంచారు. అలాగే ఉపాధి హామీ కూలీలకు ఇచ్చే వేతనాన్ని కూడా పెంచారు. గతంలో ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.250 వేతనం చెల్లించేవారు. తాజాగా ఈ మొత్తాన్ని 307 రూపాయలకు కేంద్ర ప్రభుత్వం పెంచింది. మరోవైపు ప్రతి గ్రామం నుంచి ఎక్కువ మంది శ్రామికులు ఉపాధి పనులకు హాజరయ్యేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఉపాధి హామీ కూలీల కోసం కొత్తగా మరో సదుపాయం అందుబాటులోకి తెచ్చారు. ఉపాధి హామీ కూలీల కోసం టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశారు. 18002001001 నంబరుతో ఉపాధి కూలీలు ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశారు. సాధారణంగా ఉపాధి హామీ కూలీలకు(శ్రామికులు) పని ప్రదేశంలో కొన్ని వసతులు కల్పిస్తుంటారు. తాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు, పనిముట్లు, మౌలిక వసతులను నిబంధనల ప్రకారం కల్పించాల్సి ఉంటుంది. అయితే కొన్నిచోట్ల క్షేత్రస్థాయిలో ఇది అమలు



కావటం లేదు. ఈ నేపథ్యంలో పని ప్రదేశంలో వసతులు కల్పించకపోయినా, చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోయినా కూడా ఈ టోల్ ఫ్రీ నంబర్ ఉపయోగించి ఉపాధి కూలీలు ఫిర్యాదు చేయవచ్చు. అలాగే కొత్త జాబ్ కార్డుల జారీలోనూ ఏవైనా సమస్యలు ఉంటే ఫిర్యాదు చేసేందుకు వీలవుతుందని అధికారులు చెప్తున్నారు. ఈ టోల్ ఫ్రీ నంబర్ 24 గంటలూ అందుబాటులో ఉంటుందని.. ఫిర్యాదు చేసిన వెంటనే అధికారులు.. ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని డ్వామా అధికారులు వెల్లడించారు. ఫిర్యాదు వివరాలను నమోదు చేసిన అనంతరం.. ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని వివరించారు. ఉపాధి పనులకు హాజరయ్యేవారు ఈ అవకాశం ఉపయోగించుకోవాలని సూచిస్తున్నారు.

# ప్రేమ పేరుతో యువతిని మోసం చేసిన కేసులో ఎస్ఐకు 10 ఏళ్లు జైలు శిక్ష

క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 19, గుంటూరు జిల్లా కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. యువతిని ప్రేమ పేరుతో మోసం చేసిన కేసులో రవితేజ అనే ఎసచవతీతీచకు 10 ఏళ్లు జైలు శిక్ష విధించింది. నగరపాలెం ఎసచవతీతీచగా పనిచేస్తున్న సమయంలో రవితేజ మీద ఓ యువతి ఫిర్యాదు చేసింది. ఎసచవతీతీచ రవితేజ తనను ప్రేమ పేరుతో మోసం చేశారని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసగించారంటూ 2023లో ఓ యువతి ఎసచవతీతీచ రవితేజ మీద కేసు పెట్టింది. ఈ కేసును విచారించిన గుంటూరు జిల్లా 4వ అదనపు కోర్టు.. ఎసచవతీతీచ రవితేజకు 10 ఏళ్లు జైలు శిక్ష ఖరారు చేస్తూ సోమవారం తీర్పును వెలువరించారు. రవితేజ ప్రస్తుతం అమృతలూరు పోలీస్ స్టేషన్?లో ఎసచవతీతీచగా పనిచేస్తున్నారు.

అసలేం జరిగిందంటే..

ఆస్పత్రిలో నర్సుగా పనిచేసే యువతి 2023 మే నెలలో రవితేజ మీద ఫిర్యాదు చేసింది. నగరంపాలెం ఎస్సై రవితేజ తనను మోసం చేశాడని, ప్రేమించానని, పెళ్లి చేసుకుంటానంటూ నమ్మించి, ఆ తర్వాత పెళ్లి చేసుకోమంటే అంగీకరించడం లేదంటూ సంచలన ఆరోపణలు చేసింది. ఏడాదిన్నర పాటు తనను ప్రేమిస్తున్నానని చెప్పి.. ఆయన ఉండే అపార్టుమెంటుకు కూడా తీసుకెళ్లాడని బాధితురాలు అప్పట్లో ఆరోపించింది. ఆ తర్వాత కొన్ని రోజులకు తనను పెళ్లి చేసుకోమంటే.. మొహం చాటేస్తున్నాడని.. తనకు న్యాయం చేయాలంటూ యువతి పోలీసులకు ఫిర్యాదు చేయడం అప్పట్లో సంచలనం రేపింది. ఆ తర్వాత పోలీసులు కూడా అతని మీద చర్యలు తీసుకున్నారు. ఎసచవతీతీచ రవితేజను సస్పెండ్ చేశారు. యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసిన తర్వాత.. ఎసచవతీతీచ రవితేజ కొన్ని రోజులు డ్యూటీకి రాలేదు. ఎవరికీ అందుబాటులో లేకుండా పోయారు. దీంతో ఎస్పీ అతన్ని సస్పెండ్ చేశారు. మరోవైపు పోలీసులకు ఫిర్యాదు చేసిన తర్వాత యువతిని, ఆమె కుటుంబసభ్యులను రవితేజ బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే యువతి ఆరోపణలలో ఎలాంటి నిజం లేదని ఎసచవతీతీచ రవితేజ అప్పట్లో చెప్పుకొచ్చారు. ఆమెతో తనకు ఎలాంటి సంబంధం లేదని.. అసత్య ఆరోపణలు చేస్తోందంటూ స్పష్టం చేశారు. అయితే పోలీసులు మాత్రం ఎసచవతీతీచ రవితేజ మీద కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణ చేపట్టిన గుంటూరు జిల్లా కోర్టు ఎసచవతీతీచ రవితేజను దోషిగా తేల్చుతూ.. ఆయనకు పదేళ్ల జైలు శిక్ష విధించింది.

# 4 రోజులు.. రూ.56 కోట్లు! రెచ్చిపోయిన మందుబాబులు



క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 19, నలుగురు గుమిగూడితే మధ్యలో చుక్క.. ముక్క ఉండాల్సిందే.. మరి సంక్రాంతి అంటే స్నేహితులు.. బంధువులతో పల్లెలు పట్టణాలు కళకళలాడిపోతాయి.. మందు అలవాటు ఉంటే ఇక పండగే పండగ.. తాగినోళ్లకు తాగినంత.. ఆ నాలుగు రోజులు అడ్డే ఉండదు.. ఈ ఏడాది సంక్రాంతి పండుగను ఘనంగా ముగించారు. ఎంత ఘనంగా ముగించారో తెలియాలంటే ఒకసారి మద్యం లెక్కలు చూడాల్సిందే. ఎందుకంటే గతేడాది రూ.41.13 కోట్ల మద్యం అమ్మకాలు సాగితే.. ఈ ఏడాది ఏకంగా 56.05 కోట్ల అమ్మకాలు జరిగాయి. పండుగ సందడిలో గతేడాదికంటే ఎక్కువగా గుట్టుక్కుమని పించారు.. మత్తుగా పండుగ చేసుకున్నారు.. ఉమ్మడి జిల్లాలో సంక్రాంతి పండగకు మందుబాబులు తెగతాగేశారు. పెద్దప ండగ కావడంతో పూటుగా సీసాలకు సీసాలు ఎత్తేశారు. వరుసపెట్టి నాలుగురోజులు అదే పనిలో ఉన్నా రు.దీంతో మద్యం అమ్మకాలు ఉమ్మడి జిల్లాలో భారీగా పెరిగిపో యాయి. ఈ నెల 14న భోగి నుంచి కనుమ మరుసటి రోజు వరకు నాలుగు రోజులు ఏకంగా 9.75లక్షల బీరు సీసాలు ఖాళీ చేసేశారు. 46,354 ఐఎంఎల్? మద్యం కేసులు మింగేశారు.మొత్తంగా రూ.56.05 కోట్ల మద్యం అమ్ముడైంది. 2025 సంక్రాంతి పండగ అమ్మకాలు రూ.41.13 కోట్లతో పోల్చితే ఈసారి విక్రయాలు పెరిగాయి.అత్యధికంగా కాకినాడ జి ల్లాలో రూ.23.23 కోట్లు, తూర్పుగోదావరి జిల్లా లో రూ.17.20 కోట్లు,కోనసీమలో రూ.15.61 కోట్లు చొప్పున మద్యం విక్రయాలు జరగాయి.

అంతా కలిసి..ఆనందంగా

సంక్రాంతి అంటే గోదావరి జిల్లా వాసులకు పెద్ద పండగ. ఎవరు ఎక్కడకు వెళ్లినా ఈ పం డగకు స్వగ్రామాలకు తరలిరావాల్సింది. స్నేహి తులు..బంధువులు ఒక చోటకు చేరి పండుగ చేసుకుంటారు. అందరూ కలవడంతో మద్యం అలవాటు ఉంటే ఇక అడ్డేముంది. మందు బా బులకు పండగే.పండగ జరిగినన్ని రోజులు తోటలు,ఇళ్లు,బార్లలో తెగ తాగేస్తారు. బంధువు లు,స్నేహితులతో మద్యం సీసాలు ఖాళీ చేస్తారు. ఈ సంక్రాంతికి అదే జరిగింది. భోగి రోజు మొ దలు ముక్కనుమ వరకు అమ్మకాలు అమాంతం పెరిగిపోయాయి. ఆ నాలుగు రోజులు ఉమ్మడి జిల్లాలో మందుబాబులు రూ.56.05 కోట్ల మం దు తాగేశారు.ఇందులో ఒక్క బీరు సీసాలే 9.75 లక్షలు ఖాళీ చేసి పారేశారు.ఐఎంఎల్? మద్యం కేసులు 46,354 తాగేశారు. గతేడాది సంక్రాంతికి ఉమ్మడి జిల్లాలో మద్యం అమ్మకా లు రూ.41.13 కోట్లు జరగ్గా, ఈ ఏడాది మద్యం విక్రయాలు రూ.14.92 కోట్లు అదనంగా పెరిగాయి. భోగి ముందు రోజే ఉమ్మడి జిల్లాలో అన్ని మద్యం దుకాణాలకు భారీగా స్టాకు తరలించగా అవన్నీ ఖాళీ అయిపోయాయి. కనుమరోజు మధ్యాహ్నం డిపోల నుంచి యుద్ధ ప్రాతిపదికన మద్యం దుకాణాలు సరుకు డంప్? చేశారు.డిమాండ్?కు తగినట్టు..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 400కి పై గా మద్యం దుకాణాలు, 44 బార్లు ఉ న్నాయి.ఆయా దుకా ణాల్లో సంక్రాంతి పేరుచెప్పి వారం రోజుల పాటు మద్యం పూటుగా అమ్ముడైంది. బరులు, బెల్టు షాపుల వద్ద ఎక్కువ ధరకు మద్యం విక్రయాలు జరిగాయి. పండుగకు అమ్మకాలు ఎక్కువగా ఉంటాయని తెలిసిందే. దీంతో మద్యం షాపులు, బార్?ల యజమానులు డిమాండ్?కు తగినట్టు ముందుగానే సరుకును సిద్ధం చేసుకు న్నారు. డిపోల నుంచి 17న అధిక సంఖ్యలో సరఫరా జరి గింది.అక్కడి నుంచి అధిక సంఖ్య లో బరులు,బెల్టు షాపులకు చేరుకున్నాయి.

కాకినాడ జిల్లాలో రూ.23.23 కోట్లు

కాకినాడ జిల్లాలో పండగ నాలుగు రోజుల్లో ఒక్క కాకినాడ జిల్లాలో రూ.23.23 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. ఇందులో 12 బాటిళ్లు ఉండే బీరు కేసులు మొత్తం 32,439 ఖాళీ చేసేశారు.ఐఎంఎల్? మద్యం సీసాలు 19,227 తాగేశారు. జనవరి 1 నుంచి జనవరి 13 వరకు జిల్లాలో మందుబాబులు 33,847 బీరు కేసులు తాగితే..14 నుంచి 17వ తేదీ వరకు నాలుగు రోజు ల్లో 32,439 ఖాళీ చేసేశారు. 2025 సంక్రాంతికి కాకినాడ జిల్లా లో రూ.15.30 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరగాయి.

తూర్పున రూ.17.20 కోట్లు

# భారత్‌కు చేరుకున్న యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్




క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 19, భారత పర్యటనకు వచ్చిన యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్?కు ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ఘన స్వాగతం పలికారు. ప్రొటోకాల్?ను పక్కనపెట్టి, ఢిల్లీ విమానాశ్రయానికి స్వయంగా వెళ్లి ఆయనను ఆత్మీయంగా ఆహ్వానించారు. అనంతరం ఇద్దరు నేతలు ఒకే కారులో ప్రయాణించడం వారి మధ్య ఉన్న బలమైన స్నేహబంధానికి నిదర్శనంగా నిలిచింది.ఈ సందర్భంగా లోక్ కల్యాణ్ మార్గ్?లోని తన నివాసంలో యూఏఈ అధ్యక్షుడికి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రధాని మోదీ భారతీయ సంస్కృతి, నైపుణ్యానికి ప్రతీకగా నిలిచే ప్రత్యేక కానుకలను అందజేశారు. గుజరాతీ కుటుంబాల్లో తరతరాలుగా బంధాలకు కేంద్రంగా ఉ ండే, చేతితో చెక్కిన అందమైన చెక్క ఉయ్యాల ను బహుకరించారు. యూఏఈ 2026ను ‘కుటుంబ సంవత్సరం’గా ప్రకటించిన నేపథ్యంలో ఈ కానుకకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. దీంతో పాటు, కశ్మీర్?కు చెందిన సుప్రసిద్ధ పష్మీనా శాలువాను తెలంగాణలో తయారైన వెండి పెట్టెలో పెట్టి అందజేశారు.”నా సోదరుడు, యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్?కు స్వాగతం పలికేందుకు విమానాశ్రయానికి వెళ్లాను. బలమైన భారత్–యూఏఈ స్నేహానికి ఆయన ఇస్తున్న ప్రాధాన్యాన్ని ఈ పర్యటన తెలియజేస్తోంది” అని ప్రధాని మోదీ ‘ఎక్స్’లో పోస్ట్ చేశారు. యూఏఈ అధ్యక్షుడి తల్లి షేఖా ఫాతిమాకు కూడా పష్మీనా శాలువాతో పాటు, వెండి పెట్టెలో కశ్మీరీ కుంకుమపువ్వును బహూకరించారు.ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధన రంగాల్లో బలమైన సంబంధాలు ఉన్నాయి. ఈ పర్యటన ద్వారా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంతో పాటు, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై చర్చించనున్నారు. గత దశాబ్ద కాలంలో యూఏఈ అధ్యక్షుడు భారత్?లో పర్యటించడం ఇది ఐదోసారి కావడం గమనార్హం.

# విశాఖ ఉత్సవ్ కు నేడు శ్రీకారం

**24 నుంచి ఒకటో తేదీ వరకూ కార్యక్రమాలు**

**విశాఖ, అనకాపల్లి, అరకులోయల్లో ఏకకాలంలో నిర్వహణ**

**నగరంలోని ఐదు బీచ్?లలో రోజూ సంబరాలు**



క్రైం కౌంటర్ న్యూస్, విశాఖపట్నం, జనవరి 19 విశాఖ ఉత్సవ్?కు పర్యాటక శాఖ మంగళవారం శ్రీకారం చుడుతోంది. ఈ నెల 24 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకూ విశాఖతో పాటు అనకాపల్లి, అరకులోయల్లో కూడా ఈ ఉత్సవాలను నిర్వహిస్తారు. ఏరోజు ఏ కార్యక్రమం నిర్వహించాలి, ముఖ్య అతిథులు, ప్రజలు, స్థానిక కళాకారుల భాగస్వామ్యం...తదితర అంశాలపై మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు మంగళవారం కలెక్టర్? కార్యాలయంలో సమీక్షించి, ఖరారు చేస్తారు. సాయంత్రం ఐదు గంటలకు సిరిపురం వీఎంఆర్?డీఏ చిల్డ్రన్? ఎరీనాలో జ్యోతి వెలిగించి ఉత్సవాలకు శ్రీకారం చుడతారు. శాస్త్రీయ నృత్యం, అరకు ధింసా నృత్యం, అనకాపల్లి జానపద కళలు ప్రదర్శిస్తారు.

విశాఖపట్నంలో బీచ్? ఫెస్టివల్?కు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఆర్కే బీచ్?తో పాటు సాగర్?నగర్?, రుషికొండ, మంగమారిపేట, భీమిలి బీచ్?ల్లో 24వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ప్రతిరోజూ సాయంత్రం ఆరు నుంచి రాత్రి 10 గంటల వరకూ కార్యక్రమాలు నిర్వహిస్తారు. స్థానిక కళాకారులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కళాకారులు వచ్చి ప్రదర్శనలు ఇస్తారు. ప్రధాన వేదికల వద్ద నిర్వహించే కార్యక్రమాలకు ప్రముఖ యాంకర్లను తీసుకువస్తున్నారు. సుమ, శ్రీముఖి, స్రవంతి, మంజూష వంటి వారి పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ఇక ప్రతిరోజు సంగీత విభావరి కోసం సినీ గాయకులు, సంగీత దర్శకులను తీసుకువస్తున్నారు. గీతామాధురి, సునీత, థమన్?, మణిశర్మల పేర్లు జాబితాలో ఉన్నాయి. శ్రేయాస్? మీడియాకు ఈవెంట్? నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. ప్రతిరోజు డ్రోన్? షో ఉండేలా ఏర్పాట్లుచేశారు. భారీగా ఖర్చయ్యే ఈ ఉత్సవాలకు నిధులు లేవని అధికారులు వెల్లడించడంతో, ఆ పేరుతో నగరంలోని ప్రముఖుల నుంచి చందాలు వసూలు చేయడం భావ్యంగా ఉ ండదని, చెడ్డ పేరు తేవద్దని కీలక నేతలు సూచన చేశారు. దాంతో అధికారులే ప్రభుత్వంతో సంప్రతింపులు జరపడంతో అడ్వాన్స్?గా కొంత మొత్తం ఇవ్వడానికి అంగీకరించినట్టు తెలిసింది. వీఎంఆర్?డీఏ ఫ్లవర్? షో ఏర్పాటు చేయడానికి ముందుకువచ్చింది. అదేవిధంగా నగరంలో శాశ్వతంగా ఉండేలా పలు ప్రాంతాల్లో సెల్ఫీ పాయింట్లు పెట్టనున్నారు. రుషికొండ బీచ్?లో అడ్వంచర్? స్పోర్ట్స్? ఉంటాయి. పిల్లల కోసం కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

లరేగిన దొంగలు

గాజువాక ఎల్?వీనగర్?లో వరుస చోరీలు

తాళాలు పగలగొట్టి ఐదిళ్లలోకి ప్రవేశం

సుమారు 14.5 తులాల బంగారు, 100 తులాల వెండి ఆభరణాల అపహరణ

ఆధారాలు సేకరించిన క్లూస్ టీం

సంక్రాంతి పండుగ సందర్భంగా ఇళ్లకు తాళాలు వేసి, సొంతూళ్లకు వెళ్లడాన్ని అదనుగా చేసుకుని దొంగలు రెచ్చిపోయారు. గాజువాక ఎల్?వీ నగర్?లోని ఐదిళ్లలో చొరబడి సుమారు 14.5 తులాల బంగారు, వంద తులాల వెండి ఆభరణాలను తస్కరించారు. వివరాలిలా ఉన్నాయి. ఎల్?వీ నగర్? ప్రాంతానికి చెందిన రంబా శివ, శంకర్? సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 14వ తేదీన కుటుంబ సభ్యులతో కలిసి సొంతూళ్లకు వెళ్లారు. సోమవారం ఉదయం తిరిగి వచ్చి చూసేసరికి ఇంటి ప్రధాన తలుపు తాళం విరగ్గొట్టి ఉంది. బీరువాలోని వస్తువులు చిందరవందరగా పడి ఉ న్నాయి. అందులో ఉంచిన తొమ్మిది తులాల బంగారు, 30 తులాల వెండి ఆభరణాలు కనిపించలేదు. దీంతో గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరి ఇళ్ల పక్కనే ఉ న్న పోలయ్య, కృష్ణారావు, మరొకరి ఇంటి తాళాలు కూడా విరగ్గొట్టి ఉండడంతో లోపలికి వెళ్లి చూడగా, బీరువాలు తెరిచి, అందులోని వస్తువులు చిందరవందరగా పడి ఉండడాన్ని గమనించారు. ఆయా ఇళ్లలో సుమారు నాలుగున్నర తులాల బంగారు, 70 తులాల వెండి ఆభరణాలు చోరీకి గురైనట్టు భావిస్తున్నారు. అయితే మూడు కుటుంబాల వారు తిరిగి వచ్చిన తరువాతే ఏ మేరకు చోరీ జరిగిందనేది స్పష్టత వస్తుందని పోలీసులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలాన్ని ఎస్?ఐ హరికృష్ణ, క్లూస్? టీం పరిశీలించారు. అందుబాటులో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజిని పరిశీలిస్తున్నారు.

మందుబాబుల మజా

పండుగ పేరుతో తెగ తాగారు

వారంలో రూ.61.5 కోట్ల మద్యం విక్రయం

సాధారణ రోజులతో పోల్చితే రూ.కోటి నుంచి రూ.4 కోట్ల వరకూ అదనపు అమ్మకం

వ్యాపారులు ఖుషీ

సంక్రాంతి సందర్భంగా ఈ ఏడాది మద్యం విక్రయాలు భారీఎత్తున సాగాయి. ఈ నెల 11వ తేదీ (ఆదివారం) నుంచి సెలవులు ప్రారంభం కావడంతో ఆరోజు నుంచే మద్యం విక్రయాలు పెరుగుతూ వచ్చాయని ఎక్సైజ్? శాఖ అధికారులు చెబుతున్నారు

విశాఖ జిల్లా పరిధిలో 159 షాపులు, 75 బార్? అండ్? రెస్టారెంట్లు ఉన్నాయి. ఇవికాకుండా 16 స్టార్? హోటళ్లలో బార్?లు ఉన్నాయి. ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఐదు బార్లు ఉన్నాయి. వాల్తేరు క్లబ్?, సెంచరీ క్లబ్? వంటి ఏడు క్లబ్బుల్లోను మద్యం విక్రయాలకు అనుమతి ఇచ్చారు. ఇవికాకుండా రెండు ప్రీమియం మద్యం దుకాణాలు ఉన్నాయి. వీటన్నింటికీ మద్యం ఏపీ బెవరేజెస్? కార్పొరేషన్?కు చెందిన డిపో ద్వారా సరఫరా చేస్తారు. జిల్లాలో ఉన్న మద్యం దుకాణాలు, బార్?లు, ప్రీమియం స్టోర్?లన్నింటి ద్వారా సాధారణ రోజుల్లో రూ.ఐదు నుంచి ఆరు కోట్ల విలువైన మద్యం, బీర్లు విక్రయాలు జరుగుతుంటాయి. కానీ సంక్రాంతి నేపథ్యంలో ఈనెల 11 నుంచి మద్యం విక్రయాలు గణనీయంగా పెరిగాయి. ఈనెల 11న రూ.6.5 కోట్లు విలువైన మద్యం, బీర్?లు అమ్ముడవ్వగా, 12, 13 తేదీల్లో రూ. 6 కోట్లు చొప్పున, 14న రూ.8 కోట్లు, 15న రూ.10 కోట్లు, 16న రూ.9 కోట్లు, 17న రూ.7 కోట్లు, 18న ఆదివారం కావడంతో రూ.9 కోట్లు విలువైన మద్యం విక్రయాలు జరిగినట్టు అధికారులు చెబుతున్నారు. ఎనిమిది రోజుల్లో సాధారణ రోజుల్లో సగటును పరిగణనలోకి తీసుకుంటే రూ.40 కోట్లు నుంచి రూ.45 కోట్లు విలువైన విక్రయాలు జరగాలి. కానీ పండుగ కారణంగా ఎనిమిది రోజుల్లో రూ.61.5 కోట్ల విలువైన మద్యం అమ్ముడైంది. సంక్రాంతితో ఎనిమిది రోజుల్లో అదనంగా సుమారు రూ.16.5 కోట్ల నుంచి రూ.20 కోట్ల వరకూ అదనపు విక్రయాలు జరిగాయని ఎక్సైజ్? శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

# ఉచితంగా అక్షరాభ్యాసం, విద్యార్థులకు ఉచిత దర్శనం..




క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 19, విద్యార్థులకు విజయవాడ దుర్గ గుడి దేవస్థానం శుభవార్త వినిపించింది. జనవరి 23వ తేదీన విద్యార్థులకు ఉ చితంగా దుర్గమ్మ దర్శనం కల్పించనుంది. జనవరి 23వ తేదీ మాఘ శుద్ధ పంచమి కావటంతో విజయవాడ దుర్గ గుడిలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. పవిత్రమైన మాఘ శుద్ధ పంచమి రోజున కనకదుర్గమ్మ అమ్మవారు భక్తులకు సరస్వతీదేవి రూపంలో దర్శనమివ్వనున్నారు. ప్రధాన ఆలయంలోని అమ్మవారి మూలవిరాట్టుకు ప్రత్యేక అలంకరణ చేయనున్నారు. అలాగే మహామండపం ఆరో అంతస్తులో ఉత్సవ విగ్రహానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. 500 మంది చిన్నారులకు ఉచిత సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం జరగనుంది.

మాఘ శుద్ధ పంచమి కావటంతో జనవరి 23వ తేదీ ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం ఏడింటి వరకూ దుర్గమ్మ సరస్వతీ దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వనుంది. ఈ నేపథ్యంలోనే విద్యార్థులకు ఉచితంగా అమ్మవారి దర్శన భాగ్యం కల్పించాలని దుర్గ గుడి దేవస్థానం నిర్ణయం తీసుకుంది. యూనిఫామ్ ధరించి, ఐడెంటిటీ కార్డుతో ఆలయానికి వచ్చే విద్యార్థులకు ఉ చిత దర్శనం కల్పిస్తారు. దర్శనం పూర్తి అయిన తర్వాత విద్యార్థులకు శక్తి కంకణం, అమ్మవారి ఫోటోతో పాటు.. ఓ పెన్ను, 40 గ్రాముల లడ్డూను ఆలయ అధికారులు ఉచితంగా అందించనున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చేందుకు అవకాశం ఉన్న నేపథ్యంలో దుర్గ గుడి అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

మరోవైపు మాఘ శుద్ధ పంచమి కావటంతో ఆలయాలకు భక్తుల తాకిడి పెరగనుంది. అలాగే అమ్మవారు సరస్వతీదేవి రూపంలో భక్తులకు దర్శనం ఇస్తారు. ఇక నిర్మల్ జిల్లాలోని బాసర, సిద్ధిపేట జిల్లాలోని వర్గల్ ఆలయాలకు సైతం భక్తుల తాకిడి పెరగనుంది. మాఘ శుద్ధ పంచమి రోజున పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తే మంచిదని పెద్దలు నమ్ముతారు. ఈ నేపథ్యంలో ఆరోజు సరస్వతీదేవి ఆలయాలకు పెద్ద సంఖ్యలో తరలివెళ్తారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఆయా ఆలయాల్లో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

# సినిమా



## వారసత్వం భారం కాదు.. గొప్ప అవకాశం!

ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఆ స్టార్ హీరో ఇప్పుడు తన మనసులోని అసలు మాటను బయటపెట్టారు. వారసత్వం గురించి చాలామంది హీరోలు 'ఒత్తిడి' అని చెబుతుంటే, ఈయన మాత్రం చాలా స్పష్టంగా అది తనకున్న ఒక 'అందమైన అడ్వాంటేజ్' అని తేల్చి చెప్పారు. అంతేకాదు, ఆస్కార్ స్థాయికి ఎదిగినా తనను తాను అంత సీరియస్?గా తీసుకోనని చెబుతూ తన రోజువారీ దినచర్య గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కెరీర్, వ్యక్తిత్వం గురించి వెల్లడించిన ఆ విశేషాలేంటో తెలుసుకుందాం.

వారసత్వంపై క్లారిటీ..

ఇటీవల ఒక ప్రముఖ షోలో పాల్గొన్న రామ్ చరణ్, మెగాస్టార్ చిరంజీవి తనయుడిగా పుట్టడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఓపెన్ గా మాట్లాడారు. "సినిమా కుటుంబం నుండి రావడం అనేది ఒక అద్భుతమైన అవకాశం. ఇంట్లో ఎంతో అనుభవం ఉన్న వ్యక్తులు ఉన్నప్పుడు మనకు విషయాలు త్వరగా అర్థమవుతాయి. యాక్టింగ్ స్కూల్?కు వెళ్లి కొత్తగా నేర్చుకునే వారికంటే, ఇలాంటి వాతావరణంలో పెరిగిన వారికి అభ్యాసం అనేది చాలా వేగంగా జరుగుతుంది" అన్నారు చరణ్. తనపై ఎప్పుడూ ఆ వారసత్వం భారం కాలేదని, దాన్ని కేవలం ఒక అవకాశంగానే చూశానని ఆయన స్పష్టం చేశారు. వారసత్వం వల్ల ఎంట్రీ సులభం కావచ్చు కానీ, ప్రేక్షకులు ఆమోదించడం అనేది అతిపెద్ద సవాలు అని రామ్ చరణ్ అభిప్రాయపడ్డారు. "నాకు ఆరంభంలో పెద్దగా కష్టం అనిపించలేదు కానీ, నన్ను ఒక నటుడిగా అంగీకరించడం ప్రేక్షకులకు కష్టమై ఉండవచ్చు. ఎందుకంటే వారి అంచనాలు చాలా ఎక్కువగా ఉంటాయి. కానీ కాలక్రమేణా మనం చేసే పని ద్వారా వారి అభిప్రాయాలు మారుతాయని నేను నమ్ముతాను" అని ఆయన నిజాయితీగా చెప్పుకొచ్చారు.

సక్సెస్ మంత్ర..

'ఆరర్' వంటి భారీ విజయం తర్వాత కూడా చరణ్ అంత ప్రశాంతంగా ఉండటానికి కారణం ఆయన పాటిస్తున్న ఒక క్రమశిక్షణే. "నేను నన్ను అంత సీరియస్?గా తీసుకోను. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే నా పని మీద దృష్టి పెడతాను. అది పూర్తికాగానే నేను చేసే పనిని పూర్తిగా మర్చిపోతాను. సక్సెస్ గురించి అతిగా ఆలోచించను" అని చరణ్ తన సింపుల్ లైఫ్ స్టైల్ గురించి వివరించారు. ఈ అలవాటే తనను ఎప్పుడూ ప్రశాంతంగా ఉంచుతుందని ఆయన తెలిపారు.

రామ్ చరణ్ ప్రస్తుతం తన తదుపరి చిత్రం 'పెద్ది' షూటింగ్?లో బిజీగా ఉన్నారు. ఈ సినిమాను మార్చి 27, 2026న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. గ్లోబల్ స్టార్ ఇమేజ్ వచ్చిన తర్వాత చరణ్ నుండి రాబోతున్న ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఎంత ఎదిగినా ఒదిగి ఉండటం, వారసత్వాన్ని గౌరవిస్తూనే తనకంటూ ఒక సొంత ముద్ర వేసుకోవడం రామ్ చరణ్ ప్రత్యేకత. తనను తాను ఒక సాధారణ వ్యక్తిగా భావిస్తూ కెరీర్?లో ముందుకు సాగుతున్న తీరు నిజంగా అభినందనీయం.





## దానిమ్మతో జ్యూస్?.. ఇలా తీసుకున్నారంటే..

ఆధునిక జీవనశైలి కారణంగా కొంతమంది తీవ్రదీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారు. నేటి యువత ఎక్కువగా గుండె సమస్యల భాగిన పడుతున్నారు. దీనికి ప్రధాన కారణం అనారోగ్యకరమైన ఆహారాలు అతిగా తినడం, ఆధునిక జీవనశైలి. నిజానికి దీర్ఘకానికి వ్యాధుల బారిన పాడేవారు ముఖ్యంగా గుండె సమస్యలతో బాధపడుతున్న వారు తప్పకుండా పలు రకాల జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. గుండె సమస్యలు ఉన్నవారు ఎక్కువగా దానిమ్మ పండ్ల రసం తాగడం మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

దానిమ్మ పండ్ల రసంలో విటమిన్ సి తో పాటు విటమిన్ కె పుష్కలంగా లభిస్తుంది. అలాగే ఈ రసంలో విటమిన్ బి9 కూడా ఎక్కువగా ఉంటుంది. దీంతోపాటు పొటాషియం, మెగ్నీషియం, ఐరన్ కూడా ఉంటుంది. గుండె సమస్యలతో బాధపడేవారు రోజు ఒక గ్లాసు రసాన్ని తాగడం మంచిది. రక్తనాళాల్లో కొవ్వు కరిగించి రక్తపోటు అదుపులో ఉంచడంలో దానిమ్మ రసం సహాయపడుతుంది. హైబీపీ సమస్యతో బాధపడేవారు రోజుకు ఒక గ్లాస్ దానిమ్మ జ్యూస్ తాగడం మేలు.

దానిమ్మ జ్యూస్?లోని యాంటీ ఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్ కరిగించి మంచి కొలెస్ట్రాల్ పెంచుతాయి. అలాగే ట్రైగ్లిజరాయిడ్స్ కూడా తగ్గుతాయి. కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవారు రోజుకు ఒక గ్లాస్ దానిమ్మ జ్యూస్? తాగడం మంచిది. ఇందులో ఉండే అద్భుతమైన గుణాలు అధిక రక్తపోటును నియంత్రించేందుకు క్రియాశీలక పాత్ర పోషిస్తాయి. దానిమ్మలో పాలీఫినాల్స్ ఉంటాయి. ఇవి ధమనుల్లో కొవ్వు పేరుకుపోకుండా కాపాడి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. తద్వారా గుండె సంబంధ సమస్యలు రాకుండా చూసుకోవచ్చు.

దానిమ్మ రసంలో విటమిన్ సి ఉంటుంది. ఇది ఇమ్యూనిటీ పవర్ పెంచడంలో సహాయపడుతుంది. అనేక రకాల ఇన్ఫెక్షన్లతో పోరాడి జబ్బుల బారినపడకుండా కాపాడుతుంది. దానిమ్మ జ్యూస్?లోని యాంటీ ఆక్సిడెంట్లు మెదడును ఎల్లపుడూ ఆరోగ్యంగా ఉంచుతాయి. తద్వారా జ్ఞాపకశక్తి బాగుంటుంది. మెదడు చురుకుగా పనిచేస్తుంది. దానిమ్మ జ్యూస్?లో యాంటీ ఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. ఇవి చర్మానికి రక్త ప్రసరణ మెరుగుపర్చి స్కిన్ గ్లో పెంచుతాయి. రోజుకు ఒక గ్లాస్ దానిమ్మ జ్యూస్? తాగితే ఎల్లపుడూ యవ్వనంగా కనిపించొచ్చు.



## బియ్యం ఉడికేటప్పుడు ఈ చిట్కా ట్రై చేయండి..

సాధారణంగా హోటళ్లలో తయారు చేసే విధంగానే ఇంట్లో కూడా అన్నం వండుకోవాలని అందరి కోరిక. కానీ, చాలా మందికి అన్నం సరిగా వండటం రాదు. ఎలా వండినా అది గిన్నెలో మెత్తగా అవుతుంది. లేదంటే, అడుగున అంటుకుపోతుంది. దీనివల్ల వంట వేస్ట్? అవటం మాత్రమే కాదు.. ఇంట్లో పని కూడా పెరిగిపోతుంది. ఇలా జరగకూడదు అనుకుంటే.. అన్నం వండేటప్పుడు ఒక చిన్న పదార్థాన్ని కలిపారంటే..వంటలో మీకు ఎటువంటి సమస్యలు ఉండవు.

కొంతమంది అన్నం వండేందుకు గిన్నె వాడుతుంటారు. మరికొందరు కుక్కర్?లో వండుతుంటారు. అయితే, అన్నం సరిగా ఉడకకపోవటం, ఒక్కోసారి చాలా మెత్తగా అవుతుంది. అలాంటి ఫుడ్? తినాలంటే, ఎవరూ ఇష్టపడరు. ఉంటే తినడానికి వెనుకాడతారు. అందుకే ఇంట్లో వండిన అన్నం కూడా హోటళ్లలో మాదిరిగా మల్లెపూలలా, మంచి రుచిగా ఉండాలంటే.. ఈ సింపుల్ ట్రిక్? ట్రై చేయండి..ఇది చాలా సులభం. మీరు అన్నం వండాలనుకున్నప్పుడు కడిగిన బియ్యంలో అర టీస్పూన్ వంట నూనె వేయాలి. దీనివల్ల అన్నం పాత్రకు అంటుకోకుండా ఉంటుంది. బియ్యం బాగా ఉడికిపోతాయి. అలాగే, అన్నం చక్కగా, చేతులకు అంటుకోకుండా కమ్మటి రుచితో వస్తుంది.

అన్నం వండేటప్పుడు బియ్యంలో అర టీస్పూన్ వంట నూనె వేసినప్పుడు ఏం జరుగుతుందంటే..ఆ నూనె నీటి పైన ఒక పొరను ఏర్పరుస్తుంది. ఇది బియ్యం ఉడికే క్రమంలో మెత్తగా మారకుండా చేస్తుంది. వంట నూనె బియ్యం మరీ ఎక్కువగా ఉడకకుండా నియంత్రిస్తుంది. ఇది ప్రతి బియ్యం గింజను విడిగా ఉంచుతుంది.

కుక్కర్?లో అన్నం వండేటప్పుడు తరచుగా నీరు బయటకు వచ్చి వంటగది అంతా చిమ్ముతుంది. దీనివల్ల గ్యాస్, కుక్కర్ దెబ్బతింటాయి. అన్నం వండేటప్పుడు కుక్కర్ లోపల నురుగు ఏర్పడుతుంది. కాబట్టి ఇలా జరుగుతుంది. ఇలా జరగకుండా నిరోధించడానికి అన్నం వండేటప్పుడు అర చెంచా వంట నూనె వేయండి. దీనివల్ల నీరు బయటకు రాకుండా ఉంటుంది.

## కివీస్‌ను వేటాడబోతున్న సూర్యసేన

భారత్, న్యూజిలాండ్ జట్లు టీ20ల్లో తలపడినప్పుడల్లా పోరు హోరాహోరీగా సాగుతుంది. ఇప్పటివరకు ఈ రెండు జట్లు మొత్తం 25 అంతర్జాతీయ టీ20ల్లో ముఖాముఖి తలపడ్డాయి. ఇందులో టీమిండియా స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శిస్తూ 14 మ్యాచ్?ల్లో విజయం సాధించింది. కివీస్ జట్టు 10 మ్యాచ్?ల్లో గెలుపొందగా, ఒక మ్యాచ్ టైగా ముగిసింది. ద్వైపాక్షిక సిరీస్?ల విషయానికొస్తే, ఇప్పటివరకు జరిగిన 8 సిరీస్?లలో భారత్ 5 గెలిచింది. ముఖ్యంగా గత నాలుగు సిరీస్?లుగా టీమిండియాను కివీస్ ఓడించలేకపోయింది.

సిరీస్ ప్రారంభానికి ముందే టీమిండియాకు భారీ షాక్ తగిలింది. యువ సంచలనం తిలక్ వర్మ, ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ గాయాల కారణంగా సిరీస్ మొత్తానికి దూరమయ్యారు. తిలక్ స్థానంలో సీనియర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ జట్టులోకి రాగా, సుందర్ స్థానాన్ని లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ భర్తీ చేయనున్నారు. ఇక టీ20 కెప్టెన్?గా సూర్యకుమార్ యాదవ్?కు అద్భుతమైన రికార్డు ఉంది. అతని సారథ్యంలో భారత్ ఇప్పటివరకు ఒక్క టీ20 సిరీస్ కూడా ఓడిపోలేదు. అయితే, గత 22 ఇన్నింగ్స్?లుగా సూర్య బ్యాట్ నుంచి కనీసం ఒక్క హాఫ్ సెంచరీ కూడా రాకపోవడం అభిమానులను కాస్త ఆందోళనకు గురిచేస్తోంది.

వచ్చే నెలలో జరగబోయే టీ20 వరల్డ్ కప్ 2026కు ముందు భారత్?కు ఇదే ఆఖరి సిరీస్. జనవరి 21 (బుధవారం) నాగ్?పూర్ వేదికగా తొలి టీ20 జరగనుంది. వన్డే సిరీస్?లో చారిత్రాత్మక విజయం సాధించి మంచి ఊపు మీద ఉన్న న్యూజిలాండ్?ను సొంత గడ్డపై అడ్డుకోవడం సూర్య సేనకు అతిపెద్ద సవాల్. సొంత పరిస్థితులు మనకు అనుకూలంగా ఉన్నప్పటికీ, మిచెల్ సాంట్నర్ సారథ్యంలోని కివీస్ జట్టును తక్కువ అంచనా వేయలేం. ముఖ్యంగా హోల్కర్ స్టేడియంలో ఓటమి తర్వాత, టీమిండియా కుర్రాళ్లు ప్రతీకారం తీర్చుకోవాలని పట్టుదలతో ఉన్నారు.




## హిట్‌మాన్ లో కసి చచ్చిపోయిందా?

న్యూజిలాండ్?తో జరిగిన మూడు వన్డేల సిరీస్?లో రోహిత్ శర్మ ఘోరంగా ఫెయిలయ్యాడు. మూడు ఇన్నింగ్స్?ల్లో కలిపి అతను కేవలం 61 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఇందులో అతని అత్యధిక స్కోరు 26 పరుగులు. ముఖ్యంగా ఇండోర్?లో జరిగిన సిరీస్ డిసైడర్ అయిన మూడో వన్డేలో 338 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రోహిత్ కేవలం 11 పరుగులకే వెనుదిరగడం అభిమానులను నిరాశకు గురిచేసింది. గతేడాది ఆస్ట్రేలియాపై ప్లేయర్ ఆఫ్ ది సిరీస్?గా నిలిచిన రోహిత్, ఇప్పుడు కివీస్?పై కనీసం ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేకపోవడం చర్చనీయాంశమైంది.

సైమన్ డౌల్ ఏమన్నారంటే?

రోహిత్ ఆటతీరును గమనించిన న్యూజిలాండ్ మాజీ పేసర్, కామెంటేటర్ సైమన్ డౌల్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "రోహిత్?కు ఎప్పుడూ ఒక టార్గెట్ ఉంటుంది.. టీ20 వరల్డ్ కప్ లేదా 50 ఓవర్ల వరల్డ్ కప్ వంటి గోల్ ఉంటేనే అతను కసితో ఆడతాడు. కానీ 2027 వన్డే వరల్డ్ కప్ ఇంకా చాలా దూరంలో ఉంది. అంతవరకు ఆడే కసి రోహిత్?లో ఉందా? అని నాకు అనుమానంగా ఉంది" అని డౌల్ విశ్లేషించారు. రోహిత్ ప్రస్తుతం కేవలం వన్డే ఫార్మాట్?కే పరిమితం అవ్వడం వల్ల, అతనికి తగినంత మ్యాచ్ ప్రాక్టీస్ లభించడం లేదని, ఇది అతని ఫామ్?పై ప్రభావం చూపుతోందని ఆయన అభిప్రాయపడ్డారు.

రోహిత్ ఫామ్?పై విమర్శలు వస్తున్న తరుణంలో, టీమిండియా కెప్టెన్ శుభ్?మన్ గిల్ అతనికి సపోర్టుగా నిలిచాడు. "రోహిత్ భాయ్ మంచి ఫామ్?లోనే ఉన్నాడు. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా సిరీస్?ల్లో అతను బాగా ఆడాడు. ప్రతి మ్యాచ్?లోనూ భారీ స్కోర్లు చేయడం ఎవరికైనా సాధ్యం కాదు. అతను త్వరలోనే పుంజుకుంటాడు" అని గిల్ ధీమా వ్యక్తం చేశాడు. అయితే మాజీ కోచ్ రవిశాస్త్రి మాత్రం డౌల్ వ్యాఖ్యలతో కొంతవరకు ఏకీభవించారు. క్రికెట్?లో సుదీర్ఘకాలం రాణించాలంటే ఆటపై కసి, కోరిక చాలా ముఖ్యమని శాస్త్రి పేర్కొన్నారు.

టెస్టులు, టీ20ల నుంచి తప్పుకున్న రోహిత్.. మళ్ళీ భారత జెర్సీలో కనిపించాలంటే జూలైలో జరిగే ఇంగ్లాండ్ పర్యటన వరకు ఆగాల్సిందే. అంటే దాదాపు ఐదు నెలల పాటు అతనికి అంతర్జాతీయ మ్యాచ్?లు లేవు. ఈ లోపు మార్చిలో ప్రారంభమయ్యే ఐపీఎల్ 2026లో రోహిత్ ముంబై ఇండియన్స్ తరపున ఆడనున్నాడు. తనపై వస్తున్న విమర్శలకు బ్యాట్?తోనే సమాధానం చెప్పాలని హిట్ మాన్ పట్టుదలతో ఉన్నాడు.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H No: 21-119, West Ibrahimpatnam, Krishna, Andhra Pradesh - 521456. . Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2844. Ph:9849707349 email:kvp6858@gmail.com